వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 27 జనవరి 2024





## చరిత్రలో నిలిచిపోయేలా చంద్రబాబు బహిరంగ సభకు సర్వం సిద్ధం

### భారీ భద్రత నడుమ చంద్రబాబు సభావేదిక



**పీలేరు, జనవరి 26 ప్రభాతవార్త**

వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు గద్దె దింపడం ఖాయమని తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం చంద్రబాబు చేపట్టిన రా కదలిరా బహిరంగ సభ చరిత్రలో నిలిచి పోయేలా రూపు దిద్దుకుందని అన్నారు. తెదేపా అధినేత చంద్రబాబు నేతత్వంలో వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశంఖం పూరించడానికి సభా ప్రాంగణం సర్వం సిద్ధం చేశామన్నారు. రాష్ట్రంలో రా .. కదలిరా.. కార్యక్రమం తో చంద్రబాబు హోరెత్తించి ప్రజల్లో పెను మార్పు తీసుకొస్తూ కార్యకర్తలో జోష్ నింపుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి చంద్రబాబు చుక్కలు చూపించబోతున్నారని పలువురు తెదేపా శ్రేణులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబుకు జడ్‌ప్లస్ కేటగిరి భద్రత ఉండడంతో సంబంధిత అధికారులు సభా ప్రాంగణం అడుగడుగునా క్షుణ్ణంగా పరిశీలించారు. పీలేరు లో జరిగే చంద్రబాబు సభకు హెలిఫ్యాడ్ స్థలం సభా వేదిక, పార్కింగ్ పనులు బారికేడ్లు శరవేడంగా కొన సాగుతున్నాయి.






## విషపూరిత ఆహారం తిని 4 ఆవులు మృతి

**రామసముద్రం, జనవరి 26 ప్రభాతవార్త :**



రామసముద్రం మండలం సీతర గాని పల్లె గ్రామంలో విష పూరిత ఆహారం తిని నాలుగు ఆవులు, ఒక గొర్రె మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకొంది. బాధిత రైతు వెంకటప్ప వివరాల మేరకు రైతు రైతుకు నాలుగు ఆవులు, ఒక గొర్రె ఉన్నాయి. రోజూ పశువులకు దాన వేసి పాలు పితికేవారు. యదా విధిగా శుక్రవారం ఉదయం కూడా పశువులకు దాణ పెట్టగా ఐదు నిమిషాల వ్యవధిలో నాలుగు ఆవులు, గొర్రె మృతి చెందాయని వెంకటప్ప తెలిపారు. వీటి విలువ సుమారు రూ.4లక్షలు కలవని తెలిపారు. కుటుంబ పోషణకు అసరాగా ఉన్న ఆవులు మృతి చెందడంతో కుటుంబ పోషణభారంగా మారనున్నదని రైతు భోరున విలపిస్తున్నాడు. ఈ విషపూరిత ఆహారం ఎక్కడ కలిసిందో అంతు పట్టడం లేదన్నారు. ఏది ఏమైనా ఒక్కసారిగా ఆవులు మృతి చెందడంతో బాధిత కుటుంబతోన పాటు గ్రామస్థులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

## రా కదలిరా కార్యక్రమం విజయవంతం చేయాలి

### జనసమీకరణలో మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**నిమ్మనపల్లె, జనవరి 26 ప్రభాతవార్త:**



అన్నమయ్యజిల్లా పీలేరులో నేడు జరగబోయే తెలుగుదేశం అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చేపట్టిన రా కదలిరా కార్య క్రమాన్ని విజయవంతం చేయుటకు శుక్రవారం పంచాయితీ వారీగా మండలంలో షాజహాన్‌బాషా పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంనుంచి భారీగా తరలించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి రామక్రిష్ణ, మాజీ టిడిపి అధ్యక్షులు రాజన్న, నాయకులు రమణ, శ్రీపతి, రెడ్డప్ప, జయ, జాపర్ పాల్గొన్నారు.

## రా కదలిరా సభను విజయవంతం చేయండి

### మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**రామసముద్రం, జనవరి 26 ప్రభాతవార్త**



పీలేరులో నేడు జరిగే రా కదలిరా సభను విజయవంతం చేయాలని మదనపల్లె మాజీ ఎమ్మెల్యే షాజ హాన్‌బాషా పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆయన మండలంలో పర్యటించారు. టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. చంద్రబాబునాయుడు ముఖ్య అతిధిగా పాల్గొనే ఈ సభకు భారీ సంఖ్యలో జనసమీకరణ చేసి సభను విజయవంతం చేసేందుకు నాయకులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రదీప్‌రెడ్డి, అల్తాప్, చెంగారెడ్డి, క్రిష్ణప్ప, జనార్థన్, శీన, వాహీద్ పాల్గొన్నారు.

## భూకబ్జాపై సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన

### దీక్షకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్, టిడిపిలు

**మదనపల్లె, జనవరి 26 ప్రభాతవార్త :**



బికెపల్లి శివారు ప్రాంతంలోని సర్వేనెంబర్ 548, 540లో ప్రభుత్వ భూమిని అనాధ పిల్లల ఆశ్రమం నిమిత్తం కోసం ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈస్థలాన్ని కొందరూ భూ కబ్జాకు పాల్పడ్డారన్నారు. స్థలాన్ని కబ్జా నుంచి కాపాడాలని శుక్రవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయం వద్ద అనాధ ఆశ్రమం పిల్లలతో కలసి బహుజన సేన ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్, రూరల్ అధ్యక్షులు సురేంద్రరెడ్డి సంఘీభావం తెలిపారు. తెలుగుదేశం పార్టీకి చెందిన పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె. వెంకటేష్ దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు. వీరితో పాటు సిపిఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బహుజనసేన వ్యవస్థాపకులు శ్రీచందు మాట్లాడుతూ అనాధలకు ఆశ్రమం పేరుతో ప్రభుత్వం కేటాయిస్తే భూకబ్జా దారులు ఆక్రమిం చడం సబబలే అన్నారు. ఈ స్థలాన్ని రెవెన్యూ అధికారులు వెంటనే అనాధ ఆశ్రమానికి అప్ప చెప్పాలనీ, కబ్జాచేసేందుకు యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కొండపల్లి ఆనంద్, మురళి, కోణ బాస్కర్, మాదవ్, రాజేంద్ర, చైతన్య సొసైటి చిన్నారులు పాల్గొన్నారు.

## హజరత్ బిల్డింగ్ ప్రారంభోత్సవం

**ఓబులవారిపల్లె, జనవరి 26, ప్రభాతవార్త**



ఓబులవారిపల్లె మండలం, ముక్కావారిపల్లె పంచాయతీలోని సం జీవపురం గ్రామంలో ముస్లిం సోదరుల కోసం ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ తరుపున ముక్కా రూపానందరెడ్డి హజరత్ బిల్డింగ్ నిర్మించడం జరిగింది. శుక్ర వారం హజరత్ బిల్డింగ్ ప్రారంభోత్స వానికి ముఖ్య అతిథిగా ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి యువ నాయకుడు ముక్కా సాయి వికాస్‌రెడ్డి హాజరై హజరత్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం హజరత్ పెద్దల ఆశీస్సు లు తీసుకున్నారు. కార్యక్రమంలో సింగమాల రఘునాథ్‌రెడ్డి, సింగమాల విశ్వనాథ్‌రెడ్డి, షేక్ మహబూబ్ బాషా, షేక్ ఖాదర్ బాషా, ముక్కావారిపల్లె సర్పంచ్ అరవ శ్రీధర్, షేక్ బసుసు షహీబ్, షేక్ మహ్మద్‌గౌస్, షేక్ హాసన్ షబ్ షేక్ కరీముల్లా పాల్గొన్నారు.

## ఘనంగా 185వ గంధోత్సవం ఉరుసు

**కడప వైద్యవిభాగం, జనవరి 26, ప్రభాతవార్త**



కడప నగరం రవీంద్రనగర్ హుజురా మసీదు వద్ద వెలసిన ఆస్తాన ఏ హజరత్ సయ్యద్ షా గౌస్ శర్మాద్ ఖాద్రి స్వామి వారి 185వ గంధోత్స వం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ముస్లిం మత పెద్దలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా పీఠాధిపతి సయ్యద్ షా ఇలియాస్ బాషా ఖాద్రి సజ్జద నాసిన్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్ని మాల ప్రజలు కార్యక్రమంలో పాల్గొని స్వామి ఆశీస్సులుపొందాలని తెలిపారు. 26న అన్నదానం ఉంటుందని పీఠాధిపతి తెలిపారు.

## పెండ్లిమర్రిలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**పెండ్లిమర్రి, జనవరి 26, ప్రభాతవార్త**



పెండ్లిమర్రరిలో గణ తంత్ర వేడుకలు నిర్వహించారు. మండలంలోని తహసీల్దారు కార్యాలయంలో ఉదయ్ భాస్కర్ రాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, వెలుగు కార్యాలయంలో ఏపీవో వెంకటేశ్వరరావు, పెండ్లిమర్రి పోలీసు స్టేషన్‌లో ఎస్సై సునీల్‌కుమార్‌రెడ్డి, ఎంఈవో కార్యాలయంలో సుజాత, సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్, మండలంలోని అన్ని ప్రభుత్వ కాలేజీ, పాఠశాలలు, ప్రైవేటు విద్యా సంస్థల్లో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశ నాయకుల సేవలను కొనియాడారు.

## కెఎస్ఆర్ఎంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కడప జనవరి 26, ప్రభాతవార్త**



కె.ఎస్.ఆర్.ఎమ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫిజికల్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వ ర్యంలో కళాశాల క్రీడా మైదానంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ ద్వారా కవాతు చేసి జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు.

కె.ఎస్.ఆర్.ఎం కళాశాలకు స్టేట్ అవార్డ్స్

ఉత్తమ రాష్ట్రీయ ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా అవార్డ్ పొందిన మెకానికల్ విభాగంలో సహాయ ఆచార్యులుగా పని చేస్తున్న శ్రీ.జే.సురేష్ బాబు. ఉత్తమ రాష్ట్రీయ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్‌గా బి.టెక్ ఏ.ఐ ఎం.ఎల్ తృతీయ సంవత్సరం చదువుతున్న ఎంపికైన విద్యార్థి సంతోష్ రెడ్డి.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డ్ గ్రహీతలను ప్రశంస పత్రాలతో ప్రత్యేక అభినందనలు తెలిపారు.

క్రీడలలో సత్తా చాటిన కే.ఎస్.ఆర్.ఎం విద్యార్థులు :

గత విద్యా సంవత్సరంలో జరిగిన అంతరాష్ట్రీయ విశ్వవిద్యాలయ స్థాయిలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ క్రీడలలో రాణించిన 15 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో ప్రత్యేకంగా వారిని అభినందనలు తెలియజేశారు.

అనంతరం మ్యూజికల్ చైర్స్ టగ్‌ఆఫ్ వార్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), బాధ్య ప్రిన్సిపల్ డాక్టర్. జి. హేమలత, కె.ఎస్.ఆర్.ఎం మేనేజ్‌మెంట్ స్టడీస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.కృష్ణ మోహన్, అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ పి.ప్రేమ్ కుమార్, ఫిజికల్ డిపార్ట్మెంట్ సమన్వయ కర్తలు పి.నారాయణ, వంశీ నాయక్, కె.ఎల్.ఏం. మహిళా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గంగాస్పోర్ట్స్ క్లబ్, కో ఆర్డినేటర్ ఎన్.లావణ్య, ప్రోగ్రాం యాంకర్ అనితావివిధ విభాగాల అధిపతులు, డీన్లు, సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## మైదుకూరులో పోలీసుల తనిఖీలు

**మైదుకూరు జనవరి 26, ప్రభాత వార్త**



రాష్ట్రంలో 2024 సాధారణ ఎన్నికలు రాభోతున్న తరుణంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. అందులో భాగంగా శుక్రవారం ప్రొద్దుటూరు రోడ్డులోని బైపాసు బ్రిడ్జి దగ్గర మైదుకూరు అర్బన్ ఏసైలు ఘణమద్దు లేటి, రమణ ఆద్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేకుండా బంగారం, వెండి, నగదు, విలువైన వస్తువుల తరలింపుపై నిఘా పెట్టారు. ఈ తనిఖీలలో ఎస్సై,సిబ్బంది పాల్గొన్నారు.

## వేమన పద్యపోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం

**మైదుకూరు జనవరి 26, ప్రభాత వార్త**



వేమన జయంతి సందర్భంగా వేమన పౌండేషన్ రాష్ట్ర స్థాయిలో చేపట్టిన వేమన పద్యపోటీలలో గెలుపోందిన మైదుకూరు జడ్పి బాలుర ఉన్నత పాఠశాల విధ్యార్థులకు శుక్రవారం బహుమతి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ప్రదానోపాద్యాయురాలు ఎం.రమాదేవి, తెలుగు ఉపాధ్యాయుడు రచయిత తవ్వా ఓబుళరెడ్డి ఆద్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో డి.మహేశ్‌కు ప్రధమ బహుమతి, వెంకట సుభాన్‌కు ద్వితియ బహుమతి, సూర్యతేజలకు తృతీయ బహుమతుల పతకాలు అందజేయడంతొ పాటు వేమన పద్యపుస్తకాలు మరియు ప్రశంస పత్రాలు అందజేశారు. మరో ఏడుగురికి పుస్తకాలను, ప్రశంస పత్రాలను అందజేశారు. పోటీలలో పాల్గోన్న మరో 15మందికి వేమన పద్యాల పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు ఎల్.సూర్య నారాయణ రెడ్డి, గోశెట్టి రామమోహన్, ఆవుల శ్రీనివాసులు, మణిప్రకాష్, సురేంధ్ర నాయక్, స్వర్ణలత, భారతి, దివ్యమణి, వనజ పాల్గోన్నారు,

## ప్రొద్దుటూరులో అన్నమయ్య సాంస్కృతిక కళా ఆడిటోరియం నిర్మిస్తా

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 26, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు నియోజికవర్గంలో కళలను కళాకారులను ప్రోత్స హించాలన్నదే తన లక్ష్యమని భవిశ్యత్తులో ప్రొద్దుటూరులో కళాకారుల కోసం అధ్భుతమైన అన్నమయ్య సాంస్కృతిక కళా ఆడిటో రియం నిర్మిస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవా రం రాష్ట్ర నాటక అకాడమి డైరెక్టర్ బండారు లక్ష్మిదేవి సూర్యనారాయణ ఆధ్వ ర్యంలో ప్రభుత్వ గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారుడుగా పుట్టడం భగవంతుడు వరప్రసాదమన్నారు. ఏ కళాకారుడైన ధనము కన్నా కోరుకుంటారన్నారు. పుట్టకతోనే కొంతమందికే కళాకారుల లక్షణాలు ఏర్పడతా యని సాధనతో అవి సంపూర్ణ కళాకారుడుగా ఎదుగుతారన్నారు. అలాంటి కళాకారులును సమాజంలో చులకనగా చూడటం బాధాకరమన్నారు. వినోదాన్ని వివేకాన్ని ఇచ్చే వారి కళాకారులని సమాజాన్ని మేల్కొల్పే నిప్పు కనిక కళాకా రులని కొనిఆడారు. వారి జీవన విధానంలో సంపాదించిన సొమ్మును కలలకే ఖర్చు పెట్టి పేదరికం అనుభవిస్తారు తప్ప కలలను వదులుకోరన్నారు. ఇలాంటి కళాకారులను కలలను ప్రభుత్వాలు పోత్స హించాల్సి న అవసరం ఉందన్నారు. ప్రొద్దుటూరు నియోజికవర్గంలో కళాకారులను బ్రతికించుకోవాలన్నదే తన ఆకాంక్షని తెలిపారు. నాటకాలకు సనిమాలకు ప్రాణం పోసింది కడప జిల్లా సురభి నాటక కంపెనీ అని తెలిపారు. సురభి నాటక కంపెనీ ద్వారా ఎందరో నటులు ఎదిగారు అన్నారు. కానీ సనీనటులు స్టేజి నటుల కన్నా రాజకీయ నాయకులు నటిస్తారన్నది రాష్ట్ర నాటక అకాడమి డైరెక్టర్ బండారు లక్ష్మిదేవి సూర్యనారాయణ మాట్లాడుతూ కళాకారులకు సేవ చేసేందుకు తమ కుటుంబానికి అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ బండారు లక్ష్మిదేవి సూర్యనారాయణ చేతులమీదుగా ప్రభుత్వ గుర్తింపు కార్డులు పంపిణి చేశారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్య దర్శి పోరెడ్డి నరసింహారెడ్డి రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి మెంబర్ కాకర్ల నాగేశా రెడ్డి, క్షత్రియ కళ్యాణమండపం అధ్యక్షులు బండారు రఘు రామయ్య, వైసిపి పట్టణ మహిళా అధ్యక్షులు కోనేటి సునంద, కౌన్సిలర్ మోతుకూరు జయలక్ష్మి వైసిపి నాయకులు కళాకారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకున్న రఘురామయ్య

**వీరపల్లి జనవరి 26, ప్రభాతవార్త**



75 వ గణతంత్ర దినోత్సవ సంద ర్భంగా అన్నమయ్య జిల్లా పోలీసు పెరడ్ గ్రౌండ్ కలెక్టర్, చేతుల మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వీరబల్లి ప్రిన్సిపల్ జి రఘురామయ్య మెరిట్ అవార్డును అందుకోవడం జరి గింది. కళాశాల మూడు సంవత్స రములుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు తాగునీటి వసతి, చెట్ల పెంపకం, దాతల సహకారంతో మైదానం అభివృద్ధి, విద్యార్థుల సంఖ్యను పెంచ డం, మెరుగైన ఫలితాలు రాబట్టడం జరిగిందని తెలియ చేశారు. దీనిని గుర్తించి అవార్డు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియ జేశారు.

## రాజ్యాంగ రూపకర్తల ఆశయాలను నెరవేరుద్దాం

**పెద్దమండ్యం జనవరి 26 ప్రభాతవార్త**



స్వరాజ్యంకోసం ఎందరో మహను భావుల త్యాగఫలంతో రాజ్యాంగం ఏర్పడిందని కెఎస్‌ఆర్ పాఠశాల హెచ్‌ఎం అమీన్‌పీర్ అన్నారు. శుక్రవారం 75వ గణ తంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిధిగా సిద్దవరం విశ్వనాధ రెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అమరవీరుల వేషధారణలో చిన్నారులు, జెండాగీతాలను ఆలపించి జెండావందనం స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశప్రజలందరూ ఆత్మగౌరవం, సమానత్వంతో జీవించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగాన్ని గౌరవింస్తూ దేశఉన్న తికి పాటుపడాలని కోరారు. మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, కార్యాలయాల్లో, పోలీస్‌స్టేషన్, రెవెన్యూ కార్యాలయంలో తాసీల్దార్ రాము, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి పూర్ణ చంద్రిక, ఎంపిడివో శ్రీధర్ జెండానుఎగుర ేవేసి అమరవీరుల త్యాగాలను స్మరించుకుని నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, ఉపాద్యాయులు, కరెస్పాండెంట్ రఘునాధరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 26, ప్రభాతవార్త**



కమళాపురం నియోజికవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్లూరు వీర శివారెడ్డి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సమక్షంలో శుక్ర వారం టిడిపిలో చేరినట్లు టిడిపి నియోజికవర్గ ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా టిడిపిలో చేరిన వీర శివారెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. వీరశివారెడ్డి చేరికతో కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో తెలుగు దేశం పార్టీని బలోపేతం చేసి సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబుని చేజిక్కించుకునేలా ఇస్తానని వీరశివారెడ్డి తెలిపారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**బద్వేలు, జనవరి26 ప్రభాతవార్త**

పట్టణంలోని నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో శుక్రవా రం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణలతో విద్యా ర్థులు ముస్తాబై దేశభక్తి గేయాలకు, నృత్యాలు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల ఏజీఎం నజీర్ అహ్మద్, ప్రిన్సిపాల్ కిశోర్‌లు గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులనుద్దేశించి మాట్లా డుతూ భారతదేశం సర్వసత్తాక సామ్యవాద లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఏర్పడిన రోజు అని వివరించారు. స్వాతంత్ర్యదినోత్స వానికి, ఘన తంత్ర దినోత్స వానికి గల వ్యత్యాసాన్ని వివరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, డ్రాయింగ్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాన్ని తనిఖీచేసిన సివిల్‌జడ్జి పద్మజ

**బద్వేలు , జనవరి26(ప్రభాతవార్త**



పట్టణంలోని బీసీ వెల్ఫేర్ వసతి గృహాన్ని బద్వేలు సీనియర్ సివిల్ జడ్జి పద్మజ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. గణతంత్ర దినోత్స వం సందర్భంగా కోర్టు ఆవరణలో జెండా వందనం చేసిన అనంతరం అక్కడినుంచి వసతి గృహా నికి విచ్చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని వారికి సూచించారు. సబ్ జైలుకు చేరుకుని ఖైదీలను పరామర్శించారు. క్షణికావేశంలో జరిగిన వాటి పట్ల శ్రద్ధ తీసుకుని సత్ర ్రవర్తనతో సమాజంలో మెలగాలని సూచించారు. ఆమె వెంట జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి, వసతిగృహం అధికారి ప్రసాద్ వసతిగహం అధికారులు పాల్గొన్నారు.

## నాగేళ్ల చంద్రశేఖర్ నేత్రాలు దానం చేసిన కుటుంబ సభ్యులు

**ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 26, ప్రభాతవార్త**



నాగేళ్ల చంద్రశేఖర్ (ఫైల్)

పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు, సీనియర్ ఆడిటర్ నాగేళ్ల చంద్ర శేఖర్ శుక్రవారం మరణించారు. స్నేహశీలి, సౌమ్యులు, ఐదు దశాబ్దాలు పైగా ఆడిటర్‌గా ప్రొద్దుటూరు పట్టణంలోనే కాకుండా చాలా చాలా ప్రాంతాలలో సేవలు అందించి ప్రముఖ ఆడిటర్‌గా గుర్తింపు తెచ్చుకున్న నాగేళ్ల చంద్ర శేఖర్ చిన్న తమ్ముడు హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేళ్ళ శ్రీనివాసులు, మేనళ్లుడు కశెట్టి స్కూల్ ఉపాధ్యాయుడు ఆర్యవైశ్య సభ సభ్యులు దొంతు మురళీకృష్ణ కోరిక మేరకు వీరి స్నేహితుడు గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి ద్వారా స్నేహ సేవాసమితి అధ్యక్షుడు మధుసూధన్ రెడ్డికి విశయాన్ని తెలియజేసి నాగేళ్ళ చంద్రశేఖర్ గారి నేత్రాలను దానం చేయించారు. వీరు మరణించిన కూడ వారి నేత్రాల ద్వారా మరో ఇద్దరికి చూపులు ప్రసాదించే భాగ్యాన్ని పొంది చిరస్మరణీయులుగా నిలిచిపోతారని చెప్పడంలో సందేహం లేదు.

## విశిష్ట సేవలు అందించిన పోలీసు అధికారులు, సిబ్బందికి పతకాలు

**కడప క్రైం, జనవరి 26, ప్రభాతవార్త**



జిల్లాలో పోలీసు శాఖలో విశిష్ట సేవలందించిన పోలీసు అధికారులు, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సేవా పతకాలను జిల్లా స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్స వం వేడుకల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ రామరాజు, జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌లు అందజేసి పతక గ్రహీత లను ప్రత్యేకంగా అభినందించారు. సేవా పతకాలు అందుకున్న వారిలో ఉత్తమ సేవా పతకం-2023 ఏఎస్సై రామచంద్రరాజు, సేవా పతకాలు ప్రొద్దుటూరు ఏఎస్సై సుబ్బన్న, కడప ఏఆర్‌హెచ్‌సీ సురేష్‌బాబు, పీఎస్ హెచ్‌సీ శ్రీనివాసులు, ముద్దనూరు పీఎస్ హెచ్‌సీ ఓబులేసులు ఉన్నారు.

## ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున

**ప్రొద్దుటూరు జనవరి 26, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు ఎన్నికల కమిషనరంగా మల్లికార్జునను నియమిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన గుంతకల్ మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్నారు. ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్యను గుంతకల్‌కు బదిలీ చేశారు. ఆయన 2011, నవంబర్ 11 నుండి ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కొత్తగా నియమితులైన మల్లికార్జున త్వరలో బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది.

## రాష్ట్రంలోని వ్యవస్థలను అస్తవ్యస్తం చేసిన వైసీపీ

### – టిడిపి ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి

**రాయచోటి, జనవరి 26, ప్రభాత వార్త :**



రాష్ట్రంలోని వ్యవస్థలన్నింటినీ అస్తవ్యస్తం చేసిన పార్టీ వైసీపీ అని, అవినీతి చేసిన వారు ఎవరైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాయచోటి అభివృద్ధి లేదు కానీ అవినీతి ఎక్కడ చూసినా కనపడుతోందని రాయచోటి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం గణతంత్ర దినోత్సవ వేడుకల అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమాశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డికి ఓటమి భయం పుట్టుకుందన్నారు చంద్రబాబు నాయుడు దగ్గర ఎమ్మెల్యేలు చేసిన అవినీతి చిట్టా ఉందన్నారు. చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన ఏ ఒక్క సంక్షేమ పథకం ఎక్కడా కనపడడం లేదని ఆయన అన్నారు. అందుకే పీలేరులో జరగబోతున్న రా కదలిరా సభకు భారీ ఎత్తున జనంతో హాజరవుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ విభాగం అధ్యక్షులు మౌలానా, ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా దాడులు జరిగాయని, ఎన్నికలు దగ్గరవుతున్న వేళ సీఎం జగన్ మోసపూరిత హామీలు ఇస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారని, చంద్రబాబు చేపట్టిన సభకు ఆదరణ లభిస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గం పరిశీలకులు శివారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహణ కార్య దర్శి గాజుల ఖాదర్‌బాషా, మాజీ జడ్పిటిసి మల్లు నర్సారెడ్డి, రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## విశిష్ట సేవలకు ప్రశంసా పత్రం

**చిట్వేలి, జనవరి 26 ప్రభాతవార్త**

చిట్వేలి మండల పరిధిలోని పలు శాఖల్లో ఉద్యోగరీత్యా విశిష్ట సేవలు అందించిన పలువురికి శుక్ర వారం 75వ రిపబ్లిక్ డే సందర్భంగా ఆర్‌డిఓ జి.రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందు కున్నారు. వీరిలో చెర్లోపల్లి పంచా యతి కార్యదర్శి కొండ కేశవరెడ్డి, పోలోపల్లి వెల్ఫేర్ అసిస్టెంట్ కట్టా శ్రీనివాసులు ఉన్నారు. తాము అందించిన సేవలను ప్రభుత్వం గుర్తించి ప్రశంసాపత్రాన్ని అందివ్వడం మాకు మరింత ఉద్యోగ బాధ్యతలను పెంచిందని మా విధి నిర్వ హణలో సహాయం అందించిన తోటి సిబ్బందికి, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గణతంత్ర దినోద్సవం పెద్దలు ఇచ్చిన గౌరవం

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వేకోడూరు రూరల్, జనవరి 26 ప్రభాతవార్త**

భారతదేశంలో జనవరి 26న గణతంత్ర దినోత్స వం ప్రసాదించిన పెద్దలను ఎప్పటికి మరువరానిదని వారు చూపిన మార్గాల్లో పయనించాలని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం 75వ రిపబ్లిక్‌డేను పురస్కరించుకుని తహశిల్దారు, ఎంపిడిఒ, వెలుగు తదితర కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. వాడవాడలా మువ్వెన్నల జెండా రెపరెపలాడడం దేశానికి పెద్దలు ఇచ్చిన అపూర్వ గౌరవమని దేశ పౌరులు వారిని స్మరించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సుధాకర్‌రాజు, సర్పంచ్‌లు హరిక్రిష్ణారెడ్డి, ఆనాల కవితాచెంగల్‌రెడ్డి, గోపి, చంద్రశేఖర్, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, రామక్రిష్ణ, మహేశ్వర్‌రెడ్డి, మల్లు క్రిష్ణారెడ్డి, రమణారెడ్డి, రాజారెడ్డితో పాటు వైసిపికి చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకు తగిన గుర్తింపు

**నందలూరు, జనవరి 26 ప్రభాతవార్త**

నందలూరు మండలంలోని మండల తహశిల్దారు వైఎస్ సత్యానందం, డిప్యూటీ తహశిల్దారు మోహన్‌కృష్ణ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుశీల్ కుమార్ కు ఉత్తమ సేవలు అందించినందుకు గాను శుక్రవారం గణతంత్ర దినోత్స వం సందర్భంగా రాజంపేట రెవెన్యూ డివిజన్ అధికారి రామక్రిష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకోవడం జరిగిందని తహశిల్దారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు రావడంతో మాకు బాధ్యత పెరిగిందని మండల అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## కలెక్టర్ ద్వారా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఆర్డీవో

**బద్వేలు , జనవరి26 ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్స వం సందర్భంగా ఉత్తమ సేవలందించినందుకు గాను బద్వేలు ఆర్డీవో ఆకుల వెంకటరమణకు కలెక్టర్ విజయరామరాజు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. ఈ ప్రశంసా పత్రం తన బాధ్యతను మరింత పెంచిందని ఈ సందర్భంగా ఆర్డీవో పేర్కొన్నారు. తాను పదవిలో ఉన్నంత కాలం ప్రజల తక్షణ సమస్యల చొరవకు చర్యలు చేపడతానని ఈ సందర్భంగా తెలిపారు. తనకు సహకరించిన తోటి సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సై రహీముల్లాకు ప్రశంసాపత్రం

**కేవిపల్లె, జనవరి 26 ప్రభాతవార్త**

విధి నిర్వహణలో విశేష సేవలు అందించిన కేవి.పల్లె ఎస్సై రహీముల్లాకు గణతంత్ర దినోత్స వం సందర్భంగా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఎస్పీ కష్ణారావు చేతులు మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలికిరి మండలంలో విధినిర్వహణలో చేసిన విశేష సేవకులకు గాను ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈసందర్భంగా ఎస్సై రహీముల్లా మాట్లాడుతూ తనపై మరింత బాధ్యత పెరిగిందని ఇటీవలె కేవి. పల్లెకు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించానని తెలిపారు. స్పెషల్ బ్రాంచి హెడ్ కానిస్టేబుల్ రెడ్డిమోహన్ ప్రశంసాపత్రం అందుకున్నారు.

## వేంపల్లెలో ముగ్గురికి ఉత్తమ సేవల అవార్డులు

**వేంపల్లె, జనవరి 26, ప్రభాతవార్త**

వేంపల్లెలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉత్తమ సేవలు అందించిన ముగ్గురు ఉద్యోగులు గణతంత్ర దినోత్స వం సందర్భంగా శుక్రవారం ప్రశంసా పత్రాలు అందుకున్నారు. విశిష్ట సేవలు అందించిన ఎంపీడీవో దివిజాసంపతి జిల్లా కలెక్టరు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. అలాగే జిల్లా పరిషత్ చైర్మన్ ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి చేతులమీదుగా సీనియర్ అసిస్టెంట్ రామారావు, జూనియర్ అసిస్టెంట్ నాగమల్లికార్జునలు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వేంపల్లె ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గాయత్రి చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్స వం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాబాషరీఫ్, ఈవోఆర్డీ మల్లికార్జునరెడ్డి, కోఆప్షన్ సభ్యులు హసానయ్య, ఎంపీటీసీలు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కొండాపురం : కొండాపురం మండలంలోని తాళ్లప్రొద్దుటూరు ఎస్సై చంద్రశేఖర్ ప్రశంసాపత్రం అందుకున్నారు. గణతంత్ర దినోత్స వం సందర్భంగా కడపలో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు, ఎస్పీ సిద్ధార్థ్‌కౌశల్ చేతుల మీదుగా ఈయన ప్రశంసాపత్రం అందుకున్నారు.

– పులివెందుల రూరల్ : పులివెందుల ప్రాంతీయ ఆసుపత్రిలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి మెడికల్ కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ శ్రీదేవి, ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ విఘ్నేశ్వర్‌రావు, డాక్టర్ దేవిడ్‌ల చేతుల మీదుగా డాక్టర్ బిందు, రక్తనిధి స్టాఫ్‌నర్సు అన్నమ్మల్, చిన్ని, సెక్యూరిటీ సిబ్బంది యువకుమార్, తరుణ్, తదితరులు అవార్డులు అందించారు.

## రవాణాశాఖ కార్యాలయంలో మొక్కలు నాటిన ఎంవీఐ

బద్వేలు , జనవరి26(ప్రభాతవార్త ):



పట్టణంలోని రవాణా శాఖ కార్యాలయ ఆవరణంలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ శేఖర్‌రావు మొక్కలు నాటారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా కార్యాలయంలో మొదటగా జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆవరణలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది మహనీయులు త్యాగాలు చేయడం వలనే ఈరోజు హక్కులను పొందుతున్నామన్నారు. గణతంత్ర వేడుకలను రవాణాశాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అలాగే కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటడం వలన పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడతాయన్నారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను గురించి వివరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

బ్రహ్మంగారిమఠం, జనవరి26:

ప్రభాతవార్త మండలంలోని తహశీల్దారు కార్యాలయ ఆవరణలో మువన్నెల జెండాకు వందనాన్ని తహశీల్దారు సువర్ణదేవి, సిబ్బంది చేశారు. అలాగే పోలీసు స్టేషన్ ఆవరణలో మువ్వన్నెల జెండాకు వందనాన్ని సబ్ ఇన్‌స్పెక్టర్ విద్యాసాగర్ సిబ్బంది వందనంచేశారు. అలాగే బ్రైట్‌మైండ్ స్కూల్ నందు విద్యార్థులకు నృత్యాలు, ఆటలపోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ మరియు ఉపాధ్యాయురాలు కలిసి పిల్లలకు బహుమతిని అందజేసి ప్రతిజ్ఞ చేసి జాతీయ జెండాకు సెల్యూట్ చేశారు. అలాగే దీప్తి హైస్కూల నందు మరియు వరుణ్ పాఠశాల నందు పిల్లలు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేసి జెండా వందనం చేశారు . స్వాతంత్ర్య సమరయోధుల, రిపబ్లిక్ డే వేడుకల గురించి విద్యార్థులకు తెలియజేశారు.

## కురబలకోటలో గణతంత్ర వేడుకులు

కురబలకోట, జనవరి 26 ప్రభాతవార్త:



కురబలకోట మండలంలో గణతంత్ర వేడుకలను ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాల్లో నిర్వహించారు. గాంధీజి, అంబేద్కర్ చిత్రపటాలను ఏర్పాటు చేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయజెండాను ఎగురవేశారు. మిట్స్ కళాశాలలో ఆర్ఆర్ అకాడమి ఛైర్మెన్ నాదేండ్ల ద్వారకనాథ్, గోల్డ న్వ్యాలీ ఇంజనీరింగ్ కళాశాలలో కరస్పాండెంట్ ఎన్.వి.రమణారెడ్డిలు ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి దస్తగిరిసాబ్, జడ్పిటిసి బైసాని జ్యోతి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ భీమేశ్వర్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఛైర్మెన్ డిఆర్.ఉమాపతిరెడ్డి, అంగళ్ళు గ్రామ పంచాయితీకార్యాలయంలో సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, కురబలకోటలో సర్పంచ్ సుజాత, మట్లివారిపల్లెలో సోమిరెడ్డి, కనసానివారిపల్లెలో ఆర్.కె.క్రిష్ణారెడ్డి, తెట్టులో సర్పంచ్ మనోహర్‌రెడ్డి, ముదివేడు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మల్లికార్జునరెడ్డి, విద్యాశాఖకార్యాలయంలో ఎంఈఓ ద్వారకనాథ్, ముదివేడులో గ్రామ సెక్రటరీ రామప్పలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మిఠాయిలను పంపిణీ చేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

పీలేరు, జనవరి 26 ప్రభాతవార్తః



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పీలేరు అన్ని ప్రభుత్వ ప్రయివేటు కళాశాల , పాఠశాలలో ప్రిన్సిపాళ్ల, హెచ్ఎంలు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో , కోర్టు ఆవరణంలో, తహశీల్దారు కార్యాలయాలలో, పోలీసు స్టేషన్‌లో అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం సమర్పించారు. పంచాయతీ కార్యాలయంలో జరిగిన వేడుకలలో సర్పంచి జీనత్‌షఫీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతత్వంలో పటిష్టమైన రాజ్యాంగం నిర్మాణమైనందునే భారతదేశంలోని పౌరులందరూ స్వేచ్ఛ సమానత్వాలతో రక్షింప బడుతున్నారన్నారు. ఆనాటి దేశ నాయకుల స్ఫూర్తితో పేద ప్రజలకు సేవ చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీకి కార్యకర్తలే కీలకం : ఎంపి మిథున్‌రెడ్డి

మదనపల్లె, జనవరి 26 ప్రభాతవార్త :

మదనపల్లె నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైసిపి అభ్యర్థిని గెలిపించి ఆదరించాలని రాజంపేట ఎంపి, లోకసభ పక్షనే త పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి తెలిపా రు. పట్టణంలోని మిషన్‌కాంపౌం డు మైదానంలో వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసి న ఎంపి మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో మదనపల్లెలో వైకాపాను గెలిపించారని, మళ్లీ 2019లో వైకాపానే గెలిపొందడం జరిగిందన్నారు. 2024 ఎన్నికల్లో కూడా వైకాపాను గెలిపించి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని తెలిపారు. పార్టీకి కార్యకర్తలే కీలకమని కొనియాడారు. ప్రతి కార్యకర్త గెలుపు కోసం కృషి చేయాలన్నారు. జిల్లాలోనే మదనపల్లెకు ప్రత్యేక గుర్తింపు ఉందని ఇక్కడ మెడికల్ కళాశాలను మంజూరు చేయడం జరిగిందని, బిటి కళాశాలను యూనివర్శిటిగా మార్చేందుకు త్వరలోనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే కేంద్ర విద్యాలయం మంజూరు అయ్యిందని, ప్రధానంగా మదనపల్లె-తిరుపతి, మదనపల్లె-కదిరి జాతీయ రహదారులు పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. హంద్రీ-నీవా కాలువల వెడల్పుకు కూడా టెండర్లు పిలవడం జరిగిందన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి కుప్పంలో హంద్రీ-నీవా జలాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించిన నిస్సార్ అహ్మద్‌ను అందరూ ఆదరించాలన్నారు. తొలుత ఎంపికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజా రెడ్డి ఆధ్వర్యంలో గజమాలతో స్వాగతించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజా రెడ్డి, షమీంఅస్లాం, జడ్పిటిసి ఉదయ్‌కుమార్,వెంకటరెడ్డియాదవ్, ఛైర్మెన్ తట్టి శ్రీనివాసులురెడ్డి, వైస్ ఛైర్మెన్‌లు జింకాచలపతి, నూర్ అజాం, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిపిలు, ఎంపిటిసిలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

చిట్వేలి, జనవరి 26 ప్రభాతవార్త

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను చిట్వేలి మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. అన్నిశాఖల కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో, బ్యాంకుల నందు, గ్రామ సచివాలయాలో , ఆయా శాఖల అధికారులు, పాఠశాలల యాజమాన్యం, బ్యాంకు మేనేజర్లు, సచివాలయ సిబ్బంది జెండా వందనం గావించారు. స్వాతంత్ర్యం సిద్దించిన మూడు సంవత్సరాలు పాటు శ్రమించి దేశ పరిపాలనకు అవసరమైన విధి విధానాలను రూపొందించడంలో రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ప్రజాస్వామ్య దేశాల్లో అతిపెద్ద రాజ్యాంగ వ్యవస్థగా భారతదేశం నిలవడం మనకు గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. హక్కులను కోరడం ఎంత ముఖ్యమో ప్రతి భారతీయుడు విధులను నిర్వహించడం కూడా అంతే అవసరమని తహశిల్దారు శిరీషా అన్నారు. జాతీయ జెండాను రాజ్యాంగాన్ని విధిగా అందరూ గౌరవించాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కేవి.పల్లె, జనవరి 26 ప్రభాతవార్తః

మండలంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు నరసింహులు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఈశ్వరమ్మ , ఆదర్శ పాఠశాలలో రెడ్డి ప్రదీప్ , పోలీసు స్టేషన్‌లో ఏఎస్సై కాలేషా , గర్నిమిట్ట ప్రభుత్వాసుపత్రిలో వైద్యురాలు రేష్మా, సచివాలయాలు, అన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలో హెచ్ఎంలు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

## వేంపల్లెలో రెపరెపలాడిన జాతీయజెండా

వేంపల్లె, జనవరి 26, ప్రభాతవార్త ః



వేంపల్లెలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయజెండా రెపరెపలాడింది. వేంపల్లెలోని శ్రీచైతన్య, ఉషాకిరణ్, స్వామివివేకానంద, నారాయణ, లిటిల్‌ఫ్లవర్, తేజ, వికాస్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాల, ఉర్దూ ఎంపీపీ, మెయిన్ పాఠశాల, తదితర పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. శ్రీచైతన్య పాఠశాలలో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. చిన్నారులకు డైరెక్టరు చైతన్యరెడ్డి, చేతన్‌రెడ్డిలు బహుమతులు అందించారు. ఉషాకిరణ్ పాఠశాల నందు కరస్పాండెంట్ రమణారెడ్డి చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు పలు వేషధారణల్లో కనిపించారు. స్వామి వివేకానంద ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు. అలాగే నారాయణ పాఠశాలలో ఆ పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు బహుమతులు అందించారు. తేజ పాఠశాలలో కరస్పాండెంట్ మహదేవరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరమ్మలు జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు బహుమతులు అందించారు. లిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా ఆధ్వర్యంలో సీఐ చాంద్‌బాషా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రిన్సిపల్ మొబిన్‌తాజ్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఎంపీపీ ఉర్దూ, మెయిన్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వనిపెంట షకీల ఆధ్వర్యంలో వేంపల్లె మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బాబాషరీఫ్ చేతుల మీదుగా జెండా ఎగురవేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ భారతి పాఠశాలలో హెడ్‌మాస్టర్ ఆంజనేయులురెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోకన్వీనరు రహంతుల్లా, సహాయ కార్యదర్శి అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో స్టాలిన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఐఈఆర్టీలు యశోద, సుజాతల ఆధ్వర్యంలో వినికిడిలోపంతో బాధపడుతున్న విష్ణుకు సమగ్రశిక్ష అభియాన్ అందించిన రూ.20వేలు విలువ చేసే వినికిడియంత్రాన్ని అందించారు. ఎంఐఎస్ కోఆర్డినేటరు అబ్దుల్‌ఖాదర్, సీఆర్పీలు కల్యాణి, నాగరాణి, సూర్యకుమారి, కంప్యూటరు ఆపరేటరు కవిత, అకౌంటెంట్ మాధవి, ఎంపీపీఎస్ మెయిన్ పాఠశాల హెచ్ఎం రాజేశ్వరి, కేర్‌టేకర్ సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

## మడితాటికి ఉత్తమ సేవా పురస్కారం

రాయచోటి, జనవరి 26, ప్రభాత వార్త :



ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలలో స్కాట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీగా ఉత్తమ సేవలు అందించినందుకు గాను 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం అన్నమయ్య జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా మడితాటి నరసింహారెడ్డి ఉత్తమ సేవా పురస్కార ప్రశంసాపత్రం అందుకున్నారు. స్కాట్స్ అండ్ గైడ్స్ కార్యకలాపాలను ఉమ్మడి కడప జిల్లాలో విస్తరించడమే కాకుండా స్కౌటిజం ద్వారా విద్యార్థులతో క్రమశిక్షణ దేశభక్తి పెంపొందించడానికి విశేష కృషి చేస్తున్నారు. ప్రస్తుతం స్కౌట్ అండ్ గైడ్స్ సెక్రటరీగానే కాకుండా సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, జడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, డిఇఒ శ్రీరాం, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట ఘనంగా 75 గణతంత్ర దినోత్సవ వేడుకలు

రాజంపేట అర్బన్, జనవరి 26 ప్రభాతవార్త

రాజంపేటలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆర్‌డిఓ జి.రామక్రిష్ణారెడ్డి పోలీసులు, ఎన్‌సిసి క్యాడెట్ల నుంచి గౌరవ వందనం అందుకుని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల కృషి ఫలితంగా స్వాతంత్ర్యం ఫలాలు అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. దేశం కోసం త్యాగం చేసిన మహానుభావులందరిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన రాజంపేట తహశిల్దారు ఎం.సుబ్రమణ్యంరెడ్డి, పెనగలూరు తహశిల్దారు శ్రీధర్, చిట్వేలి తహశిల్దారు శిరీషాలకు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. అలాగే ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్ నుంచి పుల్లంపేట తహశిల్దారు నరసింహకుమార్, రాజంపేట మండల సర్వేయర్‌గా వెంకటసుబ్బయ్య ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

## రాజంపేట మున్సిపల్ కమిషనర్‌గా రాంబాబు

రాజంపేట అర్బన్, జనవరి 26 ప్రభాతవార్త

రాజంపేట మున్సిపల్ కమిషనర్‌గా ఏలూరు జిల్లా చింతలపుడి ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ రాంబాబు నియమితులయ్యారు. రాజంపేట కమిషనర్‌గా పనిచేస్తున్న ఎం.జనార్ధన్‌రెడ్డి నెల్లూరు జిల్లా నాయుడుపేటకు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం జిఒ జారీ చేసింది.

## రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

బద్వేలు , జనవరి26(ప్రభాతవార్త ):

గణతంత్ర దినోత్సవం సందర్భం రాచపూడి నాగభూషణం డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సుధ ప్రారంభించారు. విద్యార్థులు దేశభక్తి భావాలను పెంపొందించుకుని జన్మించిన ప్రాంతానికి, దేశానికి కీర్తి, ప్రతిష్టలు తెచ్చేలా ఎదగాలని ఎమ్మెల్యే అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ వంటి ప్రముఖులు కమిటీగా ఏర్పడి ఎన్నో ఇతర దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి మన ధృడమైన రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. మనదేశ రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారిందన్నారు. బావితరాలక ు ఇలాంటి మహనీయుల త్యాగాల గురించి వివరించాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం సీమాంక్ ఆసుపత్రిలో కళాశాల విద్యార్థులు రక్తదానం చేసిన వారిని అభినందించారు. తమ దాతృత్వాన్ని చాటుకుని ఇతరులకు సహాయం అందించే గుణాన్ని తెచ్చుకునేందుకు రక్తదానం చేసిన 30 మంది విద్యార్థులను అభినందించారు. వీరివెంట మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, సగర కార్పోరేషన్ చైర్మన్ రమణమ్మ, వైస్ చైర్మన్ రాచపూడి సాయిక్రిష్ణ ,గోపాలస్వామి, డైరెక్టర్‌లు సుందరరామిరెడ్డి, కేశవరెడ్డి, సింగసాని శివయ్య, కేవీ.సుబ్బారావు , యద్దారెడ్డి, వెటర్నరి కళాశాల అసిస్టెంటు ప్రొఫెసర్, రాచపూడి దిలిప్ గుప్తా, కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, సుబ్రమణ్యం, తదితర నేతలు పాల్గొన్నారు.

## రాజీవ్‌కాలనీలో 50 కుటుంబాలు తెదేపాలో చేరిక

జమ్మలమడుగు, జనవరి 26, ప్రభాతవార్త:

జమ్మలమడుగు నియోజకవర్గం గూడెం చెరువు పంచాయతీ పరిధిలోన రాజీవ్ కాలనీలో భూపేష్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా 50 కుటుంబాలు భూపేష్ ఆధ్వర్యంలో తెదేపాలో చేరడంతో ఆయన పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో షేక్ జాఫర్, హుసేన్, పల్లా సుబ్బయ్య, బుజ్జి యాదవ్, సాదక్, ఖాసీం, గాజుల బాషా, సుబ్బు, మహబూబ్ బాషా, మాబు హుసేన్, మహబూబ్ షరీఫ్, ముబారక్, కొండా వెంకటేష్, శేఖర్, బాబాఫక్రుద్దీన్, జ్వాలా, మేస్త్రీ, బుజ్జి టైలర్ జాఫర్, కలాం, ఆచారి, రఫీ, రహమతుల్లా, అబ్దుల్, నరసింహ, దాదాపీర్, పద్మ, శేఖర్, రేష్మ, లక్ష్మీదేవి, భాయ్, భాగ్యమ్మ, రిజ్వానా, ఇమాం, లక్ష్మీ, సుజాత, మంగమ్మ, నాగసుబ్బులు, ఫాతిమాబీ, వెంకట సుబ్బమ్మ, అమీనా, మున్ని , ఫాతిమా తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో భూపేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేసి తెదేపా విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, దేవగుడి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన 75వ గణతంత్ర సంబరాలు

- అన్నమయ్య మదిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు - ఆకట్టుకొన్న సాంస్కృతిక కార్యక్రమాలు



రాయచోటి, జనవరి 26, ప్రభాత వార్త :

అన్నమయ్య జిల్లా రాయచోటి పోలీసు పేరెడ్ మైదానంలో 75వ గణతంత్ర దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. కలెక్టరేట్ ప్రవేశ ద్వారం వద్ద ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహించిన దేశభక్తి ఉప్పొంగేలా జరిగి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సమరయోధుల పోరాటాలను కళ్లముందు ఉంచారు. స్వరాజ్యం కోసం జరిగిన ఉద్యమాలను ప్రదర్శించారు. సాంప్రదాయ నృత్యాలు చేశారు. దేశభక్తి ఉట్టిపడే రీతిలో చిన్నారులు వివిధ వేషదారణలతో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పోలీసు, స్కౌట్, ఎన్‌సీసీ కవాతులు అందరినీ ఆకట్టుకొని ప్రతి ఒక్కరిలో దేశభక్తి ఉప్పొంగింది. వైసీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, శాసన మండలి డిప్యూటి చైర్ పర్సన్ జకియాఖానం, జడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, ఇన్‌చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఎస్పీ కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, తదితర ప్రముఖులు సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా వీక్షించారు. ఈ వేడుకలకు పెద్ద ఎత్తున ప్రజానీకం, ప్రముఖులు, పెద్దలు, ప్రజానీకం, విద్యార్థులు పాల్గొన్నారు. దిశా బృందం, మైన్ ప్రొటెక్టెడ్ వాహనం, వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ, పశుసంవర్థకశాఖ, గృహనిర్మాణశాఖ, సర్వేశాఖ, భూ హక్కు, భూరక్ష పథకం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, (డ్వామా), విద్య, సమగ్రశిక్ష, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, 108, 104 వాహనాలతో ప్రగతి శకటాలను ప్రదర్శించాయి. పలు శాఖలు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను అతిధులు సందర్శించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో రిపబ్లిక్ వేడుకలు వైభవోపేతంగా జరిగాయి.కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, సూపరింటెండెంట్లు, సిబ్బంది, జాతీయ జెండాకు వందనం చేశారు.

## రెపరెపలాడిన మువ్వెన్నల జెండా

వీరబల్లి, జనవరి 26, ప్రభాత వార్త :

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వెన్నెల జెండా ఎగురవేశారు. శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథరెడ్డి అభివాదం చేశారు.కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపీడిఓ మల్లీశ్వరి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

రాయచోటి, జనవరి 26, ప్రభాత వార్త :

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి, అధ్యాపకులకు, విద్యార్థినీ, విద్యార్థులకు తల్లిదండ్రులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ జాతిపిత గాంధీజీ, నెహ్రూ, శుభాష్ చంద్రబోస్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితమే ఈనాటి స్వాతంత్ర భారతదేశం అని కావున వారి ఆశయాలకు అనుగుణంగా అందరూ శాంతి, అహింసలకు కట్టుబడి భిన్నత్వంలో ఏకత్వానికి అందరి సహకారం అవసరమని అభిప్రాయపడ్డారు. వివిధ రంగాలలో గణనీయమైన అభివృద్ధిని సాధించామని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలను ప్రదర్శించి దేశభక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

మైదుకూరు జనవరి 26, ప్రభాత వార్త :

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మైదుకూరు మునిసిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మెన్ మాచునూరు చంద్ర,కమీషనర్ రంగస్వామీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మునిసిపల్ ఛైర్మెన్ మాట్లాడుతూ ఈదేశం ఇంత స్వేచ్ఛగా,సంతోషంగా బ్రతుకుతున్నామంటె అది ఎందరో మహనీయుల త్యాగఫలమని తెలిపారు.మనమందరము వారి అడుగు జాడలలో నడుచుకోవాలని తెలియజెశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ షరీఫ్,కౌన్సిలర్ వెంకట సుబ్బయ్య,రఘురామయ్య, కో ఆప్షన్ మెంబరు గౌస్,షరీఫ్ మరియు మున్సిపల్ సిబ్బంది,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. వ్యవసాయ కార్యాలయంలోను వేడుకలు, మైదుకూరు మండల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ లధికారి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో గణతంత్రదినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. జాతీయజెండా ఎగురవేసి వందనములు సమర్పించడం జరిగింది.కార్యక్రమంలో స్థానిక సీడ్సు,పెస్టిసైడ్సు యజమానులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఖాజీపేట,జనవరి 26,ప్రభాతవార్త:

ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం పరిధిలోని ఖాజీపేట మండలంలో శుక్రవారం రోజున 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ప్రజా సంఘాలతో కలిసి ఖాజీపేట లోని పి.డబ్ల్యుడి బంగ్లా సమీపాన ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇన్చార్జి మీసాల. నాగమునెయ్య, దళిత యునైటెడ్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్ కమ్మ.నరసింహులు మిస్బా డాక్టర్ ఫయాజ్ డాక్టర్ వర.సత్యానందరావు పల్లె.దేవదానం శీలం.రవి తదితరులు పాల్గొన్నారు.

## పీలేరు రా.. కదలిరా సభకు భారీ జనసమీకరణ

- దాసిరిపల్లి జయచంద్రారెడ్డి

బి.కొత్తకోట, జనవరి 26, ప్రభాతవార్త:

శనివారం పీలేరులో జరిగే తెదేపా పిలుస్తోంది రా.. కదలిరా బహిరంగ సభకు తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలి రావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెదేపా నాయకుడు దాసిరిపల్లి జయచంద్రారెడ్డి తెలిపారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి 150 ప్రత్యేక బస్సులతో పాటు 1500 వాహనాల్లో పీలేరుకు బయలుదేరడానికి సమయాత్తమవుతున్నట్లు తెలిపారు. పీలేరు బహిరంగ సభకు తరలిరావాలని దాసిరిపల్లి జయచంద్రారెడ్డి ఇచ్చిన పిలుపుతో ఆరు మండలాల నుంచి తెదేపా శ్రేణులు, అభిమానులు, తెలుగు తమ్ముళ్లు, ఎన్టీఆర్ అభిమానులు తరలిరావడానికి గ్రీన్ స్నిగల్ ఇచ్చారు.

## ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు

దువ్వూరు, జనవరి 26, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేటు సంస్థల్లో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు రమాకుమారి జెండా ఎగురవేసి పోలీసుల వందనం స్వీకరించారు. ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, స్థానిక పీఎస్ వద్ద ఎస్సై శ్రీనివాసులు, పంచాయతీ, సచివాలయం కార్యాలయం నందు సర్పంచ్ చెండ్రాయుడు, పీహెచ్‌సీ నందు వైద్యాధికారి డా.సురేష్‌బాబు తదితరులు జెండాను ఎగురవేశారు. డా.బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం జనవరి 26న అమలులోకి రావడంతో అప్పటి నుంచి రిపబ్లిక్ వేడుకలు జరుపుతున్నామని వక్తలు తెలిపారు. మండల ప్రజలకు అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

## జగన్ పాలనకు స్వస్తి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధం

- మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

రామాపురం, జనవరి 26, ప్రభాతవార్త:

జగన్ ఒక్క అవకాశం పేరుతో రాష్ట్ర సీఎం అయ్యి పేద ప్రజలకు సంక్షేమం పేరుతో మభ్యపెట్టి ఇసుక, మట్టి, మద్యం, సహజ వనరులను దోచుకుంటూ అక్రమ ఆర్జానికి బీజం వేశారని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో రా.. కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా జరగని అవినీతి జగన్ ప్రభుత్వంలోనే జరుగుతోందన్నారు. నిత్యం కింది స్థాయి నుంచి సీఎం వరకు అవినీతికి మారుపేరుగా నిలిచారన్నారు. అక్రమంగా సంపాదించిన సంపదను దోచుకోవడం తప్ప వీరు చేసింది అభివృద్ధి ఏమీ లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి వీఆర్వో స్థాయి నుంచి జిల్లా కలెక్టరు వరకు అవినీతికి పాల్పడి కమీషన్ రూపంలో పెద్దఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పేరుతో చేసింది శూన్యమన్నారు. ఈయనకు వాటా పంచితేనే పనులు జరుగుతాయన్నారు. రాయచోటిలో జరిగే మున్సిపాలిటీ పనుల్లో కూడా ఇతర వ్యక్తులకు పనులు ఇచ్చి కమీషన్ రూపంలో డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపించారు. 4 పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉండి చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించాలని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం రా కదలిరా కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అంజనారెడ్డి, వెంకటరామిరెడ్డి, రేకం ఆంజనేయులు, బ్రదర్స్ వెంకట సుబ్బారెడ్డి, చాన్‌బాషా, ఆంజనేయులురెడ్డి, చిన్నప్ప, కదిరప్ప నాయుడు, టీడీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ప్రజలందరికీ సమానంగా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది

బద్వేలు , జనవరి26(ప్రభాతవార్త ):



దేశంలో ప్రజలకు సమానంగా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని బిజివేముల వీరారెడ్డి విద్యాసంస్థల సెక్రటరీ రితేష్‌కుమార్ తెలిపారు.75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కళాశాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. మనం గర్వించదగ్గ భారత స్వాతంత్ర్య సమరయోధులు, సంపూర్ణ స్వరాజ్యం కోసం 200 సంవత్సరాలకు పైగా పోరాడారన్నారు. తమ భవిష్యత్తు తరాలు ఎవరికీ బానిసలుగా ఉండకూడదని, తమ హక్కులను స్వేచ్ఛగా వినియోగించుకోవాలని వారి త్యాగాలు చేశారన్నారు. మంచి భవిష్యత్తును సృష్టించే నైపుణ్యాలను కలిగి ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుని భవిష్యత్తు భారతాన్ని సుసంపన్నం చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ త్యాగాలను ఎప్పటికీ మరిచిపోకుండా భావితరాల కోసం పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకటసుబ్బారెడ్డి, విద్యాసంస్థల డీన్ డాక్టర రామలక్ష్మిరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బసవయ్య, వ్యవసాయ వృత్తి కళాశాల డీన్ చంద్రశేఖర్,బిఈడి కళాశాల ప్రిన్సిపల్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

## కడప కోర్టు ప్రాంగణంలో 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు

కడప లీగల్, జనవరి 26, ప్రభాతవార్త:

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.శ్రీదేవి కడప కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనమందరం ఈ ఏడాది 75వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని భారత రాజ్యాంగం 26 జనవరి 1950 నుంచి అమలులోకి వచ్చిందని అప్పటి నుంచి మనందరం నేడు గణతంత్రదినోత్సవంగాజరుపుకుంటున్నామన్నారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మొదటి అదనపు న్యాయమూర్తి శ్రీమతి గీత, గౌరవ 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి దదీనబబాబు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి కవిత, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ప్రదీప్‌కుమార్, 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి నందిని, 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జీ భార్గవి, 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి విజయలక్ష్మి, బార్ ప్రెసిడెంట్ రాఘవరెడ్డి, ఏపీపీలు, ఏజేపీలు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

పులివెందుల, జనవరి 26, ప్రభాతవార్తః



పులివెందులలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి నాయకులకు వివరించారు.కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొరియర్ ప్రసాద్‌రెడ్డి, నాయకులు ఆకుల ప్రసాద్, సిద్ధారెడ్డి, పాల్గొన్నారు.

– **పులివెందుల టౌన్** ః పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఆధ్వర్యంలో కమిషనరు వి.వి.నరసింహారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ హాఫీజుల్లా, కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాలకు అందాలి

ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి, జనవరి 26, ప్రభాత వార్త :



రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాలకు అందాలని వైఎస్ఆర్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల కృషి ఫలితమే మనకు స్వాతంత్ర్యం, గణతంత్ర దేశంగా ఆవిర్భవించిందన్నారు. స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొంటూ వారి ఆశయాలను, లక్ష్యాలను సాధించేందుకు కృషి చేద్దామన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. నూతన అన్నమయ్య జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ అహ్మద్, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, జడ్పిటిసి వెంకటేశ్వరరెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహ్మద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.








